# అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తా..

- కష్టాల కాంగ్రెస్ కావాలా.. సంక్షేమ బీఆర్ఎస్ కావాలా..?
- మభ్యపెట్టేందుకు ఆరు గ్యారెంటీ స్కీములు
- మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి
- పోడు భూముల సమస్యకు చెక్ పెడతాం
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం



పెద్దగూడెం ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 24: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిస్వార్థంగా సేవ చేస్తున్నా.. మరోసారి ఆశీర్వదించండి.. అందుబాటులో ఉంటూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దగూడెం, కడుకుంట్ల, మెంటపల్లి, నాచహళ్లి, సవాయిగూడెం, కిష్టగిరి, పెద్దతండా, చందాపూర్, దత్తాయిపల్లి, పెద్ద తండా, ఆంజనగిరి తదితర గ్రామాల్లో మంత్రి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాతనే నియోజకవర్గంలో ముందెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందన్నారు. ప్రగతి ఇక ముందు కూడా కొనసాగించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేలా ప్రజలంతా ఆశీర్వదించాలని, అందుకోసం కారుగుర్తు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. మండలంలో డబ్బు కట్టలకు అమ్ముపోయిన నాయకుల మాటలు నమ్మకండి వారి స్వార్థం కోసం అమ్ముడు పోయారని విమర్శించారు. కాంగ్రెసోళ్లు బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టుతున్నారన్నారు. మూ డుగంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలో..24 గంటలు ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో రాగానే మ్యానిఫెస్టో ప్రకారం ప్రజలకు రేషన్‌కార్డు పై సన్నబియ్యం, భూమి లేని తెల్లరేషన్ కార్డు వారికి కేసీఆర్ బీమా, గ్యాస్ సిలిండ్ రూ. 400లకే ఇవ్వనున్నట్లు తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకంలో భాగంగా మహి ళలకు నెలకు రూ.3వేల భృతి తదితర పథకాలు అమలు కానున్నట్లు తెలిపారు. ఇక అసైన్డ్ భూములకు కూడా పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 3 తర్వాత బీఆర్ఎస్ గెలుపుతో మరి న్నీ పథకాల అమలకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈనెల 30న దుమ్ము లేపుతూ, దమ్ము చూపుతూ కారు గుర్తు పై ఓట్లు పడాలన్నారు.

### పదువుల కోసం రాజకీయాలు చేయలే..

2014లో కొద్ది ఓట్ల తేడాతో ఓడిన పదవుల కోసం నేను రాజకీయాలు చేయలే.. నాకు మభ్యపెట్టడం రాదు, జూట మాటలు చెప్పడం రాదు. నియోజకవర్గం సస్యశ్యామలం చేయడంలో ఈ తొమ్మిదిన్నరేండ్లలో సాగునీళ్ల కోసం భగీరథ ప్రయత్నం చేశామన్నారు. ఏదైయితే చెప్పానో, దానికంటే ఎక్కువగానే అభివృద్ధి చేశామన్నారు. పట్టణ అభివృద్ధికి గత 30 ఏండ్లుగా నొచుకోని పరిస్థితుల నుంచి మోడల్ సిటీగా మార్చుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని సీఎం రిలీఫ్ ఫండ్‌ను అత్యధికంగా తీసుకున్న నియోజకవర్గం మనదే. గతంలో 10 ఏండ్లల్లో కేవలం 50 సీఎం రిలీఫ్ ఫండ్‌లను మాత్రమే నియోజకవర్గంలో అందించిన ఘనత కాంగ్రెస్ నాయకుడిదేనని ఎద్దేవా చేశారు. ఐటీ రంగంలోని యువత ఉపాధి కో సం రూ.22 కోట్లతో ఐటీ టవర్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ఖాన్ చెరువును నింపిన దానికి సంబంధించిన కాల్వ పనులను కూడా ప్రారంభించుకున్నామన్నారు. మన ప్రాంత అభివృద్ధి కోసం జిద్దు మీద పని చేస్తున్నాం కాబట్టే ఇంత వేగంగా నియోజకవర్గం అభివృద్ధి చెందు తుందన్నా రు.

### ప్రజల బతుకుదెరువును సుస్థిరం చేశాం

ఇప్పటి వరకు సాగు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు,ఉపాధికల్పన వంటి పై మాత్రమే దృష్టి సారించింది. రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమంపై దృష్టి సారించేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలో వ్యవసాయం వృద్ధితో రాష్ట్ర జనాభాలో సగంకు పైగా ప్రజలు వ్యవసాయ ఆధారిత ఉపాధి పొందుతున్నారన్నారు. తెలంగాణ రాక ముందు 3మెడికల్ కళాశాలలుండేవి కానీ ప్రస్తుతం జిల్లాకు ఒకటి ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇలా ఎన్నో విద్యాసంస్థలను జిల్లాలో ఏర్పాటు చేసుకున్నామన్నారు.

### కాంగ్రెస్‌ను 100 జాకీలు పెట్టిన లేవదు..

40ఏండ్ల కింద ఇందిరాగాంధీ హయాంలో 20 గ్యారెంటీలు అని 20సూత్రాలతో ప్రభుత్వాన్ని ఏర్పా టు చేశారు. అవి అమలు అయితే దేశం ఎలా ఉండేదన్నారు. కానీ మళ్లీ 40ఏండ్ల తర్వాత ప్రజలను మరోసారి మభ్యపెట్టడానికి 6 గ్యారెంటీలతో వస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డికి టికెట్ ఖాయం చేసి, మరో వ్యక్తి టికెట్ కేటాయించడంలోనే ఉంది. వారిచ్చే గ్యారెంటీలకు ఎంత గ్యారెంటో అన్నారు. కాంగ్రెస్ పాలన పక్క రాష్ట్రం కర్ణాటకలో గడిచిన ఆ రునెలలోనే వారిచ్చిన గ్యారెంటీల అమలుకు చెత్తులెత్తిసిందన్నారు. ఆ రాష్ట్ర ప్రజలు మన రాష్ట్రంకు వచ్చి కాంగ్రెస్ నమ్మి మేము మోసపోవద్దు, రాష్ట్రాన్ని ఆగం చేసుకోవద్దని ధర్నాలు చేస్తున్న పరిస్థితి నెలకొందన్నా రు. ఎట్టి పరిస్థితులలో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ చీక టి రోజులు వస్తాయన్నారు. కార్యక్రమంలో మం డల అధ్యక్షుడు మాణిక్యం, డాక్టర్ భూపేశ్‌కుమార్, జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, సింగి ల్ విండో చైర్మన్లు వెంకట్రావు, రఘువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాములు, కురుమూర్తియాదవ్, నర్సింహ, వేణురెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, నరేశ్, బాలకృష్ణ, శివన్న, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

### గులాబీ గూటికి కాంగ్రెస్, కుల సంఘాల నాయకులు

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో జిల్లా కేంద్రానికి చెందిన వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్‌శెట్టి, జిల్లా మత్స్యకార డైరెక్టర్ పుట్ట బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేశ్, ముదిరాజు, నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో చిన్నమందడి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రవిముదిరాజుతోపాటు 50 మంది కాంగ్రెస్ నాయకులు, వార్డు మెంబర్ రాఘువేంద్ర, కురుమూర్తి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే ఖిల్లాఘణపురం, పెద్దమందడి మండలాలకు చెందిన 110 మంది వివిధ పార్టీల నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మయ్య, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుసరమేశ్‌గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ ఆశోక్, శశివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ సర్కారుకు అండగా నిలబడదాం

- మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

గోపాల్‌పేట, నవంబర్ 24 : అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న కేసీఆర్ సర్కారుకు అండగా నిలబడలాని, జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ది చేస్తున్న నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన ఉమ్మడి మండలంలోని ఏదుట్ల, తల్పునూరు, కేశంపేట, రేవల్లి, బండరావిపాకులలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సర్కారు అందిస్తున్న సం క్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బోర్ల భీమయ్య, సింగిల్‌విండో చైర్మన్ రఘుయాదవ్, సర్పంచులు శ్రీలత, గోపాల్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘురామారావు, మాజీ ఎంపీపీ జానకిరాంరెడ్డి, నాయకులు జోగు శాంతన్న, నాగం సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి శ్రీరాములు, శివరాంరెడ్డి తదితరులు ఉన్నారు.



రేవల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

# శ్రీశైలంలో భక్తుల సందడి

- శాస్త్రోక్తంగా త్రయోదశి పూజలు
- అమ్మవారికి ఊయల సేవ

శ్రీశైలం, నవంబర్ 24 : శ్రీశైల మహాక్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులతో పురవీధులు కిటకిటలాడుతున్నాయి. శుక్రవారం త్రయోదశి సందర్భంగా స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. సాయంత్రం సంధ్యా సమయంలో నందిమండపం వద్ద కొలువైన శనగలబసవన్నకు ప్రత్యేక క్రతువులు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో బాసిల్లాలని అర్చకపండితులు మహా సంకల్పాన్ని పఠించి పంచామృతాలు ఫలోదకాలతోపాటు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం చేశారు. అనంతరం నందీశ్వరునిపై స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను అధిష్టింప జేసి పంచసూక్తం వృషభసూక్తం ప్రత్యేక పూజలు చేశారు. నూతన వస్త్రాన్ని సమర్పించి నానబెట్టిన శనగలు నైవేద్యంగా సమర్పించారు. అదేవిధంగా వారపూజల్లో భాగంగా గ్రామదేవత అంకాలమ్మకు కూడా అభిషేకాలు, విశేషార్చనలు జరిపించారు. భ్రమరాంబ అమ్మవారికి ప్రీతికరమైన గులాబీ, గన్నేరు, దేవగన్నేరు, నందివర్ధనం, గరుడవర్ధనం, మల్లెలు, చామంతులతో పుష్పాలంకరణ చేసిన ఊయలలో స్వామి అమ్మవార్లను వేంచేబు చేసి ఊయలసేవ నిర్వహించారు. ఆలయ మాడవీధిలో కళారాధన వేదికపై కళాకారులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

### శ్రీశైలంలో అందరికీ అలంకార దర్శనమే

శ్రీశైలం, నవంబర్ 24: శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మహోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి వచ్చే యాత్రికుల సంఖ్య పెరుగుతూ ఉంది. ప్రధానంగా రద్దీ రోజులుగా భావించే శని, ఆది, సోమవారాల్లో స్వామి వారి గర్భాలయ అభిషేకాలు, స్పర్శ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. అదేవిధంగా అమ్మవారి అంతరాలయంలో జరిపించే కుంకుమార్చనలు కూడా ప్రాకార మండపంలోనే నిర్వహించనున్నట్లు చెప్పారు. మృత్యుంజయ హోమం, రుద్రహోమం, చండీ హోమాలు రోజుకు రెండు విడుతలుగా జరిపిస్తూ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో మాత్రమే కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నప్పుడు మంచినీరు, పాలు, బిస్కెట్లు, అల్పాహారాలు అందించడంతోపాటు నిరంతర అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులు ఆలయ సిబ్బందితో సహకరించాలని ఈవో లవన్న కోరారు. అదేవిధంగా పౌర్ణమి రోజున జరిగే కార్యక్రమాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

### శ్రీశైల భ్రమరాంబకు వెండి హారతి వితరణ

శ్రీశైల శ్రీభ్రమరాంబ అమ్మవారికి నిత్య పూజాకైంకర్యాలలో వినియోగించుకునేందుకు కర్నూలుకు చెందిన రామమోహన్‌రెడ్డి, రమాదేవి వెండి హారతిని వితరణ చేశారు. శుక్రవారం ఆలయ అధికారుల సమక్షంలో దాతలు సుమారు కేజీ 160 గ్రాముల బరువుగల హారతిని వేదపండితుల సమక్షంలో అందించగా దాతలకు భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనాన్ని కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు.

# ఇంటింటికీ కేసీఆర్ భరోసా

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



కొన్నూరులో బోనం కుండలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

మదనాపురం, నవంబర్ 24 : రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కేసీఆర్ భరోసా ఇస్తున్నాడని, మరి కాంగ్రెస్ నాయకులు చెప్పే ఆరు గ్యారెంటీలకు ఎవరు భరోసా ఇస్తారో చెప్పాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆల మదనాపురం మండలంలోని కొన్నూరు, ద్వారకానగరం, కొన్నూరు తండా, దుప్పల్లి, కొత్తపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొన్నూరు గ్రామంలో మహిళలు బోనం కుండలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ కొన్నూరులో రూ.27.25 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. మన ఊరు–మనబడి కార్యక్రమంలో పాఠశాలను పునర్నిర్మాణం చేసుకున్నామని, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని, ఇది వాస్తవమా కాదా ప్రజలు ఆలోచించాలన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన పథకాలే కాకుండా మరెన్నో పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ ఏదైనా చెబితే అది కచ్చితంగా చేసి చూపిస్తాడని, రాష్ట్రంలో ఇంత వరకు జరిగిన అభివృద్ధే ఇందుకు సాక్ష్యమన్నారు. సాయంకోరి తన వద్దకు వచ్చిన ప్రతిఒక్కరికీ ఏ పార్టీకి చెందిన వ్యక్తి అని చూడకుండా తనవంతు సాయం చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే మీకు సేవకుడినై పనిచేస్తానని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్, దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ బాలమణెమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, మాజీ అధ్యక్షుడు రాములు, యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు అర్చన, మండల ప్రచార కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగన్నయాదవ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మహేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.